క్లుప్తంగా

దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు



దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించిన కేంద్ర సిబ్బంది

ఏలూరు రూరల్ : జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం అందిస్తోన్న సహకారాన్ని ప్రతి ఒక్కరూ అందుకోవాలని పునరావాస కేంద్రం కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఏలూరులో పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించారు. దివ్యాంగుల కోసం కృత్రిమ అవయవాలు, ఫిజియోథెరపీ, ఆడియోలజీ, స్పీస్‌థెరిఫీ, డీఓడీ తదితర సేవలు అందిస్తున్నామని శ్రీనివాసరెడ్డి చెప్పారు. అవసరమైన వారు పునరావాస కేంద్రాన్ని సంప్రదించి సేవలు అందుకోవాలని సూచించారు.


నేటి నుంచి మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక కుండీ సెంటర్‌లో ఉన్న హజరత్ మౌలా అలీ మహాత్ముని ఆస్థాన (గొలుసుల పంజా)లో జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలుకీ ఆదివారం నుంచి నిర్వహించనున్నట్టు ఆ సంస్థ వంశపారంపర్య ముజార్లు ఎండీ వజీర్ అలీ, ఎండీ గాలబ్ అలీ, ఎండీ మౌలా అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఉదయం 7 గంటల నుంచి నగరంలోని మసీదులకు చెందిన పేష్ ఇమామ్‌లు, మత గురువులు ఖురాన్ పారాయణం అనంతరం దరూద్ సలాం, ఫాతెహా ఖానీ నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 28 వరకు నిత్యం సాయంత్రం 6.30 గంటల నుంచి మహాప్రవక్త సీరత్ నబి గ్రంథ పఠనం అనంతరం దరూద్ సలాం, ఫాతెహా ఖానీ నిర్వహిస్తారని వివరించారు.

బీకేఎంయూ సభల పోస్టర్ విడుదల

ఏలూరు (టూటౌన్): ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు బాపట్లలో నిర్వహించే ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) రాష్ట్ర 22వ మహాసభల పోస్టర్‌ను స్థానిక స్ఫూర్తి భవన్‌లో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు.











ఆకర్షణీయంగా వినాయకుడి మట్టి విగ్రహాలు

ఆకర్షణీయంగా వినాయక ప్రతిమలు

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏలూరు నగరంలోని ప్రధాన కూడళ్లల్లో వినాయక స్వామి విగ్రహాలను అమ్మకానికి సిద్ధం చేశారు. వివిధ ఆకృతుల్లో తయారుచేసిన విగ్రహాలు భక్తులను ఆకర్షిస్తున్నాయి. మట్టి విగ్రహాలు, ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారైన విగ్రహాలు రూ.200 నుంచి రూ.30 వేలు వరకు విక్రయిస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్/ఏలూరు



రైతులు, పేదల సేవలో డీసీఎంఎస్



సభలో మాట్లాడుతున్న చైర్మన్ వేంద్ర వెంకటస్వామి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): జిల్లాలోని రైతులు, పేదల సేవలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ముందుంటోందని ఆ సంస్థ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి అన్నారు. శనివారం ఏలూరు డీసీఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన డీసీఎంఎస్ మహాజన సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. తమ పరిధిలోని వివిధ శాఖల సహకారంతో రైతులకు ఎరువులు, పురుగుమందులను అతి తక్కువ ధరలకు ఇస్తున్నట్టు చెప్పారు. పేదల ఆరోగ్య అవసరాల కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో జనరిక్ మందుల షాపులను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని జనరిక్ మందుల షాపుల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించామని వివరించారు. ఈ మందుల దుకాణాల ద్వారా ఖరీదైన, నాణ్యమైన మందులను అతి తక్కువ ధరకే అందిస్తున్నామన్నారు. నగరంలోని డీసీఎంఎస్ కార్యాలయం కింది భాగాన్ని, విత్తన శుద్ధి కేంద్రాన్ని అద్దెకు ఇవ్వడానికి మహాజన సభ తీర్మానించిందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థ లాభాలను రూ.1.25 కోట్లకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో డీసీఎంఎస్ పాలక మండలి సభ్యులు వీరమల్లు శ్రీనివాసరావు, వేంద్ర లక్ష్మి, పెన్మెత్స సుబ్బరాజు, నిమ్మల జగన్నాథరావు, తొమ్మండ్రు రాఘవులు, మేనేజర్ వెల్లంకి శివకృష్ణ మోహన్, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులు బాలలకూ వర్తిస్తాయి



ఆటో కార్మికులకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్ శేఖర్‌బాబు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): బాలల హక్కులతో పాటు మానవ హక్కులు కూడా బాలలకు వర్తిస్తాయని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్ బాబు అన్నారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ఏలూరులోని పాత బస్టాండ్ సెంటర్ కొప్పాక స్టాండ్‌లో జై భారత్ ఆటో యూనియన్ కార్మికులకు బాలల పరిరక్షణపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆపదలో ఉన్న బాలలను పరిరక్షించుదామని, 18 ఏళ్లలోపు వారంతా బాలలే అని అన్నారు. బాలల పట్ల లైంగిక వేధింపులు వంటి ఘటనలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బాల్య వివాహాన్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులు, సంరక్షకులకు కూడా శిక్ష పడుతుందని హెచ్చరించారు. విద్యార్థి దశ నుంచే సరైన అవగాహన కలిగిస్తే మత్తుపదార్థాలకు బానిసలూ కాకుండా, సమాజంలో మంచి పౌరులుగా బాలలు తీర్చిదిద్దబడతారని అన్నారు. డీ ఎడిక్షన్ చికిత్స ద్వారా మత్తు పదార్థాల వ్యసనం నుంచి సాధారణ స్థితికి తీసుకురావచ్చని, ఈ చికిత్స కోసం తమ సంస్థ నూజివీడు మండలం పొలసానిపల్లిలో బోస్కో డీఎడిక్షన్‌సెంటర్ ఏర్పాటు చేశామని, సెల్ నెంబర్ 94904 92020లో ఉచితంగా సంప్రదించవచ్చని వివరించారు. కార్యక్రమంలో జై భారత్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కొయ్యూరు బాబురావు, సెక్రెటరీ తుమ్మాటి సరస్వతీరావు, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్, బి.నేహేమియ, డి.రజిత, ఎస్ జాకబ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ శాఖ ఆధ్వర్యంలో సత్రంపాడు గణపతి ఉత్సవాలు



ఆలయంలో ఇరువర్గాలతో చర్చిస్తున్న దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరంలోని సత్రంపాడు లక్ష్మీ గణపతి ఆలయంలో ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాలు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. సత్రంపాడులోని లక్ష్మీగణపతి ఆలయం దేవదాయ శాఖలో రిజిస్టర్ అయ్యింది. అయితే ఇటీవల ఆలయ కమిటీ అధ్యక్షుడు వాసా లక్ష్మీ ప్రభాకరరావు ఈ ఆలయాన్ని దేవదాయ శాఖ పరిధి నుంచి తొలగించాలని కోరుతూ హైకోర్టులో గత నెల 14న కేసు దాఖలు చేశారు. ఆలయానికి గతంలో కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన దివంగత బండారు బాల సుబ్రహ్మణ్యం భార్య లక్ష్మీహేమ వర్గం ఈ ఆలయం తన భర్త హయాంలో అభివృద్ధి చెందిందని, ఆలయ నిర్వహణ బాధ్యతలు, గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ తమవే అంటోంది. ఇరు వర్గాల ఆధిపత్య పోరు నేపథ్యంలో ఈ ఏడాది నవ రాత్రి ఉత్సవాలు దేవదాయ శాఖ కాకినాడ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. దీంతో ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం.విజయరాజు శనివారం రాత్రి ఆలయం వద్ద ఇరువర్గాలకు హైకోర్టు ఆదేశాలను వివరించారు. నవరాత్రి ఉత్సవాల జమా ఖర్చులను తమకు తెలపాలని కమిటీకి సూచించారు. ఆయన వెంట ఏలూరు జిల్లా దేవదాయ శాఖాధికారి సీహెచ్ రంగారావు, కార్యనిర్వహణాధికారులు కూచిపూడి శ్రీనివాస్, ఎ.రవిశంకర్, డి.శంకరరావు, ఎం రాధ, డి.సాంబశివరావు, సీహెచ్‌వీ నాగమునేశ్వర రావు, సీహెచ్ చిన నాగేశ్వరరావు, పి.రీనా మాధురి, సిబ్బంది ఉన్నారు.

సేవాభావం అభినందనీయం



మరుగుదొడ్లను ప్రారంభించిన వైఎస్సార్ సీపీ నేత సత్తిబాబు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): కార్పొరేట్ సంస్థలు సేవా భావం కలిగి ఉండడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ నాయకుడు కోయ సత్తిబాబు ప్రశంసించారు. నెస్లే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నగరంలోని కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో రూ.4.50 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను ఆయన శనివారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి స్ఫూర్తితో ఇటువంటి కార్పొరేట్ సంస్థలు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వివిధ సౌకర్యాలు కల్పించడానికి ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామమని వివరించారు. కార్యక్రమంలో నెస్లే ఇండియా ఫుడ్‌సేఫ్టీ అధికారి కావ్య రెడ్డి, సేల్స్ అధికారి ఎన్ సురేష్, మేనేజర్ వసీమ్ అహ్మద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్, స్టేషనరీ పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎడ్వర్డ్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు సెంట్రల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశామని క్లబ్ అధ్యక్షుడు తోట ఎడ్వర్డ్ తెలిపారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వివిధ వస్తువులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని, గ్రామాల్లో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటికే నాలుగు మండలాల్లో 450 మంది పిల్లలకు దుస్తులు, బ్యాగులు, గొడుగులు, వంట పాత్రలు, దోమ తెరలు పంపిణీ చేశామని తెలిపారు. వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బీసీహెచ్ దుర్గాంబ, గల్లా రమణ, ఎం సునీత, కె.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్ పరిరక్షణకు కృషి చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గిరిబాబు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : మానవ మనుగడకు రక్షణ కవచం వంటి ఓజోన్ పొర పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తా గిరి బాబు అన్నారు. కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ వీలైనంత వరకు ప్రయాణాలకు ప్రజారవాణా వాహనాలనే వినియోగించాలన్నారు. రసాయన శాస్త్ర అధ్యాపకురాలు సీహెచ్ ఉదయలక్ష్మి మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం వల్ల కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, క్లోరో ఫ్లోరో కార్బన్ల వల్ల ఓజోన్ పొర కోతకు గురౌతోందని, ఈ కోత నుంచి ఓజోన్‌ను పరిరక్షించేందుకు అవగాహన కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నమాచార్య అష్టోత్తర శత సభాగాన సంకీర్తనలు

ద్వారకాతిరుమల: ప్రతి ఒక్కరూ భక్తి భావంతో హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని శ్రీ అన్నమాచార్య సంకీర్తన స్వర వాహిని చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ గాయకుడు కోటపాటి వేంకటేశ్వర్లు అన్నారు. క్షేత్రంలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్ వేదికపై హైదరాబాద్‌కు చెందిన శ్రీ అన్నమాచార్య సంకీర్తన స్వర వాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారిచే, అన్నమాచార్య సంకీర్తనలతో అష్టోత్తర శత సభాగాన సంకీర్తన మహాయజ్ఞం శనివారం ఉదయం నిర్వహించారు. 108 వైష్ణవ ఆలయాల్లో, 108 సభా వేదికలపై, 108 శనివారాల పాటు ఈ సంకీర్తనలు చేయాలనే తలంపుతో క్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేంకటేశ్వర్లు, వారి శిష్య బృందం భక్తి సంగీత పాటలతో గాన కచేరి చేశారు. కార్యక్రమ ముగింపులో ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, సూపరింటెండెంట్ రమణరాజులు వేంకటేశ్వర్లు, తదితరులను ఘనంగా సత్కరించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	36
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	32
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	40
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	21
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	22
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	20
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	30
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	23
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	27
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -తిరుపతి	16.00	4830	33

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	అరటి కాయ (1)	07-10
టమాటాలు	20	చిక్కుడు కాయలు	84
వంకాయలు (గులాబీ)	20	చామదుంపలు	40
వంకాయలు (కాంతులు)	30	ములక్కాదలు	04-06
వంకాయలు (తెలుపు)	40	కంద	40
బెండకాయలు	20	బీట్‌రూట్	36
పచ్చిమిర్చి	40	కీరా దోస	40
కాకర కాయలు	24-28	ఫ్రెంచ్‌బీన్స్	80
బీరకాయలు	30	అల్లం	110-220
క్యాబేజీ	24	కొత్తిమీర (కట్ట)	30
క్యారెట్	36	పాలకూర	10
దొండకాయలు	18	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	30	గోంగూర	06
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	20-28	క్యాప్సికమ్	60
ఆనబకాయ (1)	10-15	చిలకడదుంప	48
పొట్లకాయ(1)	20-25	నిమ్మకాయలు (డజను)	--

వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి



ఉత్సవ కమిటీలతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

ఏలూరు టౌన్: వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలీసుల అనుమతులు తీసుకోవాలని డీఎస్పీ ఈ.శ్రీనివాసులు సూచించారు. స్థానిక త్రీటౌన్ స్టేషన్‌లో వినాయక చవితి ఉత్సవ కమిటీ ప్రతినిధులు, మత సంఘాల పెద్దలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధాన రోడ్లను మూసివేస్తూ, వివాదాస్పద స్థలాల్లో, ఇతర మత ఆలయ ప్రాంగణాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించవద్దని సూచించారు. మైక్ ఏర్పాటుకు, విగ్రహాలు నిలిపే ప్రదేశాల్లో విద్యుత్ సరఫరాకు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. ఉత్సవాల ప్రదేశాల్లో మద్యం, అశ్లీల నృత్యాలు చేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మండపాల పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిత్య దీపారాధనతో ఎలాంటి ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో హిందూ ధర్మ రక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వీహెచ్‌పీ నాయకులు రామసపూడి శివప్రసాద్, శనివారపుపేట మసీదు కమిటీ సెక్రటరీ సర్దార్ షరీఫ్, షేక్ మహబూబ్ పాషా, తదితరులు ఉన్నారు.

కేంద్రంలో మరోసారి బీజేపీకి అవకాశం

ఏలూరు (టూటౌన్): రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. స్థానిక కొత్తబస్టాండ్ సమీపంలోని మాజీ అధ్యక్షుడు కొర్లపాటి సుధాకర్ కృష్ణ అధ్యక్షతన శనివారం బీజేపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన చౌటపల్లి విక్రమ కిషోర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గారపాటి మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గారపాటి చౌదరిని పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఏపీఆర్ చౌదరి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ, శరణాల మాలతీ రాణి, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు నార్మి తాతాజీ పాల్గొన్నారు.

21న 'దేశమును ప్రేమించుమన్న' గీతాలాపన



గీతాలాపన ఆహ్వాన పత్రికను విడుదల చేసిన ఎమ్మెల్సీ సాబ్జి

ఏలూరు (టూటౌన్): మహాకవి గురజాడ 161వ జయంతిని పురస్కరించుకుని ఏలూరు ఇండోర్ స్టేడియం వద్ద ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులచే సామూహికంగా ఈనెల 21న 'దేశమును ప్రేమించుమన్న' గీతాలాపన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎమ్మెల్సీ షేక్ సాబ్జి తెలిపారు. స్థానిక ఏపీఆర్ విజ్ఞాన కేంద్రంలో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటి సమాజాన్ని ఉన్నదున్నట్టు చూపిన గురజాడ అడుగు జాడల్లో నడవాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎం.సుజయ్ కృష్ణ 21 కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆలపాటి నాగేశ్వరరావు, ఏపీఆర్ విజ్ఞానకేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, మేతర అజయ్ బాబు, ఏలూరు నగర ప్రైవేటు స్కూల్స్ మేనేజ్ మెంట్ అధ్యక్షులు కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.